# స్నేహబంధం

2. కథను క్లుప్తంగా సొంతమాటల్లో రాయండి.

జ. ఒక అడవిలో కాకి, ఎలుక, తాబేలు స్నేహంగా ఉండేవి వాటితో జింక కూడా స్నేహంగా జీవించసాగింది. ఒకరోజు మేతకు వెళ్లిన జింక వేటగాడి వలలో చిక్కుకుంది. జింకను వెతుకుంటు వచ్చిన కాకి వేటగాడి వలలో చిక్కుకున్న జింకను చూసి ఎలుకను కాకి వీపుపై ఎక్కించుకొని వచ్చి జింకను వలనుండి విడిపించింది.

జింక, ఎలుక, కాకి మాట్లాడుకుంటూ తిరుగు ప్రయాణం సాగించారు. అప్పుడు తాబేలు ఎదురు పడింది. తాబేలు రావడం గమనించిన ఎలుక కోపగించుకుంది. ఇంతలో వేటగాడు వచ్చాడు. మిగితావన్నీ తప్పించుకున్నాయి. కానీ తాబేలు మాత్రం వేటగానికి చిక్కుకుంది. వేటగాడు దానిని వింటికి కట్టుకున్నాడు. జింక తప్పించుకుంది అనుకుంటే ఇంతలో తాబేలు వేటగాడికి చిక్కుకుందని మిత్రులు బాధపడ్డారు. అవి తాబేలును ఎలాగైనా రక్షించాలని ఒక

Brainbox learn easy

ఉపాయాన్ని ఆలోచించాయి. వేటగాడు వెళ్లే దారిలో జింక చచ్చినదాని వలె పడి ఉంది. కాకి జింక మీద వాలి ముక్కుతో పొడుస్తున్నట్లు నటించింది.

వేటగాడు జింక చచ్చిపోయిందని భావించి తాబేలుని కట్టిన విల్లును కింద పెట్టి జింకను బంధించడానికి వెళ్ళాడు. అది చూసిన ఎలుక తాళ్లను కొరికింది తాబేలు మడుగులోకి జారిపోయింది ఎలుక కన్నంలోకి దూరింది.

కాకి కావ్ కావ్ మంటూ ఎగిరిపోయింది. వేటగాడు తన దగ్గరికి వచ్చేలోపల జింక పారిపోయింది.

Brainbox learn easy